రాగం : హరికాంభోజి (క) (28వ మేళకర్త రాగం) ఖమాజ్‌థాట్ (హిం)
తాళం : చతురస్ర (క), కహరువా (హిం)

రచన : బొమ్మనబోయిన సోమసుందరం
సంగీతం : మహాభాష్యం చిత్తరంజన్
గానం : బృందగానం

# 28. వేదంలాటి మాటే నీది కావాలోయి సోదరా

ప॥ వేదంలాటి మాటే నీది కావాలోయి సోదరా

ఖేదంలోన మోదంలోన సన్మార్గాన సాగరా

సత్యమే నీదు కవచం - నీతియే నీదు ప్రాణం

శాంతియే నీదు గమ్యం - ధర్మమే నీ ఆశయమ్మై ॥వేదం॥

చ॥1 సౌరభ సుమాలు సుమధుర ఫలాలు - త్యాగనిరతినే చాటగా

మలయ పవనాలు పునీత జలాలు - సమరస భావన చూపగా

ఓ... ఆ ఫలములే - ఆ... భూషణములై - నీ

బ్రతుకున ధన్యత చేకూర్చాలి ॥వేదం॥

చ॥2 ప్రేమ చూపేటి జనని హృదయాన - నిస్వార్థత గమనించుమా

సిరులు సంపదల నొసగు నట్టి యీ - ధరణి మహిమ కీర్తించుమా

ఓ... యీ జననికే - ఆ... అంకితమ్మై - నీ

ఘనత జగతిలో నినదించాలి ॥వేదం॥